

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 96 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 07, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# జోకుడులో.. జోరు పెరిగింది !

● దొరల పెత్తనంలో మాదిగలకు తీవ్ర అన్యాయం ● మాదిగల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టకండి
● తెలంగాణ ప్రభుత్వంలో అత్యంత హీనంగా అణిచివేయబడుతున్న మాదిగలు ● మాదిగల లాకప్ డెత్ లు కనిపించడం లేదా ● పేదల ఇండ్లను అకారణంగా కూల్చేస్తుంటే మాదిగ ఉద్యోగులకు కనిపించడం లేదా ● వర్గీకరణ ఎక్కడ అమలు అవుతుందో పరిశీలిస్తున్నారా ● రాజ్యసభ సీట్ల కేటాయింపులో మాదిగలకు మోసం జరిగింది ● ఎమ్మెల్సీల సీట్ల కేటాయింపులో మన జాడ ఎక్కడ
● రాష్ట్రవ్యాప్తంగా అక్రమ దాడులు జరుగుతున్నది మాదిగల పైననే ● మాదిగ ఉద్యోగులకు పదవులు ఉంటే చాలు చెంచాగిరికి కొదవలేదు ● ఉద్యమాలతో పెరిగిన మేధావులు మాట్లాడే మాటలు ఇవేనా ● డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలపై అణిచివేత విపరీతంగా పెరిగిపోతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.మాదిగ ఉద్యోగులకు అరకొర పదవులిచ్చి ప్రభుత్వం వాళ్లను చెప్పు చేతుల్లో పెట్టుకుంటుందని తీవ్రంగా విమర్శించారు.పదవుల ఆశ కోసం ప్రభుత్వాన్ని వెంపర్లాడుతూ జోకడం ఉద్యోగ సంఘాలకు కొత్తేమీ కనప్పటికీ ప్రభుత్వాల ఆకృత్యాలు కళ్లెదుటే కనబడుతున్నప్పటికీ ఇలాంటి జోకుడుల సమూహాల్లో మాదిగ మేధావులు మాదిగ ఉద్యోగులు చేరిపోవడం వినడానికి వికారంగాను చూడ్డానికి సిగ్గు కరంగాను ఉందన్నారు.ఏ ప్రభుత్వమైనా అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేసినప్పుడు ఆయా ప్రభుత్వాలను అభినందించడంలో

- మిగతా 2లో..










## అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయను

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదన్న ముఖ్యమంత్రి
మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ
మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్న ముఖ్యమంత్రి



4

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం కార్యాలయానికి బాంబు బెదిరింపు

14 బాంబులు పెట్టామని, మధ్యాహ్నం పేలుతాయని బెదిరింపు మెయిల్
పోలీసులకు సమాచారం అందించిన సిబ్బంది
తనిఖీ చేసి ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించిన బాంబు స్క్వాడ్



2

## సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలని రిస్క్ వద్దు

2

## ఆంధ్రా బ్యాంకును మోసగించిన కేసు

రూ.26.86 కోట్ల ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ
బ్యాంక్ మోసం కేసులో సౌభాగ్య ఇస్పాత్ సంస్థపై ఈడీ కొరడా
హైదరాబాద్ జోనల్ ఆఫీస్ ద్వారా రూ.26.86 కోట్ల ఆస్తుల అటాచ్
ఆంధ్రా బ్యాంక్ నుంచి నకిలీ పత్రాలతో భారీగా రుణాలు
నిధుల మళ్లింపు కోసమే తప్పుడు రికార్డుల సృష్టి
రికవరీ కాని మొత్తానికి సరిపడా ఆస్తులను జప్తు చేసిన అధికారులు

2







## తెలుగు రాష్ట్రాల్లో సివిల్స్ విజేతలు వీరే!

యూపీఎస్సీ సివిల్స్ 2025 తుది ఫలితాల విడుదల
వివిధ కేంద్ర సర్వీసులకు 958 మంది ఎంపిక
ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచిన అనుజ్ అగ్నిహోత్రి
సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు
23వ ర్యాంకు సాధించిన జశ్వంత్ చంద్ర

2

# సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలని రిస్క్ వద్దు

**వీడియో షేర్ చేసి సజ్జనార్ హెచ్చరిక**
**లైకుల కోసం యువత జీవితాన్ని రిస్క్ చేయవద్దని హితవు**
**రైలు నుంచి వేలాడుతూ రీల్ చేస్తుండగా స్తంభం ఢీకొని యువకుడి మృతి**
**ఈ వీడియోను షేర్ చేసి హెచ్చరిక చేసిన సజ్జనార్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవ్వాలని, లైకుల కోసం యువత జీవితాన్ని రిస్క్ చేయవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ హితవు పలికారు. ఒక యువకుడు వేగంగా కదులుతున్న రైలు నుంచి వేలాడుతూ రీల్ చేస్తుండగా స్తంభం ఢీకొట్టి మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేసి, లైఫ్‌ను రిస్క్ చేసేవారిని హెచ్చరించారు. "సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలని తపన పడే వారికి ఇదో హెచ్చరిక. నడుస్తున్న రైలుకు వేలాడుతూ చేసే ఈ స్టంట్లు చూస్తుంటే ప్రాణం మీద తీపి కంటే ఫోన్లో వచ్చే లైకుల మీద ఆశ ఎక్కువైపోయినట్టుంది. ఇలాంటి తెలివితక్కువ పనుల వల్ల ఆ యువకుడికి దక్కింది ఏంటి? కేవలం ఆసుపత్రి బెడ్ లేదా అంతిమయాత్రే కదా. మీ పిచ్చి విన్యాసాలకు ప్రాణం పోయే వరకు ఆగుతారా? ఇంట్లో మీ కోసం ఎదురుచూసే వాళ్ల గురించి కనీసం ఒక్కసారైనా ఆలోచించారా? లైకుల కోసం లైఫ్ రిస్క్ చేసేంత పిచ్చి వద్దు. ప్రాణం పోయాక ఆ రీల్స్ ఎవరూ చూడరు. మీ కుటుంబం మాత్రం జీవితాంతం కన్నీళ్లు పెడుతుంది" అని హితవు పలికారు.

# తెలుగు రాష్ట్రాల్లో సివిల్స్ విజేతలు వీరే!

**యూపీఎస్సీ సివిల్స్ 2025 తుది ఫలితాల విడుదల**
**వివిధ కేంద్ర సర్వీసులకు 958 మంది ఎంపిక**
**ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచిన అనుజ్ అగ్నిహోత్రి**
**సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు**
**23వ ర్యాంకు సాధించిన జశ్వంత్ చంద్ర**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ పరీక్ష-2025 తుది ఫలితాలు ఇవాళ విడుదలయ్యాయి. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సహా వివిధ కేంద్ర సర్వీసుల కోసం మొత్తం 958 మంది అభ్యర్థులను యూపీఎస్సీ ఎంపిక చేసింది. ఈ ఫలితాల్లో అనుజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి టాపర్‌గా నిలవగా, రాజేశ్వరి సువే రెండో ర్యాంకు, అకన్ష్ ధుల్ మూడో ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఈసారి ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు చెందిన అభ్యర్థులు తమ సత్తా చాటారు. దాదాపు 30 మందికి పైగా తెలుగు అభ్యర్థులు సివిల్స్‌లో విజయకేతనం ఎగురవేయడం విశేషం. ముఖ్యంగా ఆల్ ఇండియా 23వ ర్యాంకుతో జీను శ్రీ జస్వంత్ చంద్ర, 55వ ర్యాంకుతో గుడెల్లి సృజన (పెద్దపల్లి జిల్లా) ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టాప్ ర్యాంకర్లుగా నిలిచారు. వీరిద్దరూ ప్రస్తుతం తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతుండటం గమనార్హం. ఇక ఇతర తెలుగు అభ్యర్థుల్లో పోలవరపు ధ్వనీష్ (108), అట్ల తరుణ్ తేజ (123), శ్రీగిరిరాజు వి.పి.ఎస్. సాయి కృష్ణ (125), కొలిపాక శ్రీకృష్ణ సాయి (150), బానోత్ లక్ష్మి రచన (178), ఎస్. వర్షిత్ రెడ్డి (259), మాసమ్మగారి పవన్ కుమార్ రెడ్డి (297) మంచి ర్యాంకులు సాధించారు. అలాగే వెలిమినేటి విక్రమ్ సింహా రెడ్డి (541), గుమ్మల శ్వేత (573), వెలిమినేటి విజయసింహ రెడ్డి (682), పుడారి రాహుల్ (748), కత్తిమాని అనిరుధ్ (786), కొరపోతుల శ్రీకర్ రాజు (806), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823), కట్టా ప్రత్యూష (908), రాజశేఖర్ గోగుల (920), గుగోలత్ జితేందర్ నాయక్ (939) కూడా విజేతల జాబితాలో నిలిచారు. లక్షలాది మంది పోటీపడే ఈ పరీక్షలో తెలుగు యువత ఈ స్థాయి విజయాలు సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. పూర్తి ఫలితాల జాబితాను upsc.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

# ఆంధ్రా బ్యాంకును మోసగించిన కేసు

**రూ.26.86 కోట్ల ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ**
**బ్యాంక్ మోసం కేసులో సౌభాగ్య ఇస్పాత్ సంస్థపై ఈడీ కొరడా**
**హైదరాబాద్ జోనల్ ఆఫీస్ ద్వారా రూ.26.86 కోట్ల ఆస్తుల అటాచ్**
**ఆంధ్రా బ్యాంక్ నుంచి నకిలీ పత్రాలతో భారీగా రుణాలు**
**నిధుల మళ్లింపు కోసమే తప్పుడు రికార్డుల సృష్టి**
**రికవరీ కాని మొత్తానికి సరిపడా ఆస్తులను జప్తు చేసిన అధికారులు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బ్యాంకు రుణాల మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ జోనల్ అధికారులు కీలక చర్యలు చేపట్టారు. సౌభాగ్య ఇస్పాత్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఐఐపీఎల్) కంపెనీకి చెందిన రూ.26.86 కోట్ల విలువైన స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేస్తున్నట్లు ప్రకటించారు. జప్తు చేసిన ఆస్తుల్లో ప్లాట్లు, ఇళ్లు, ఇతర స్థలాలు ఉన్నట్లు ఈడీ తెలిపింది. ఆంధ్రా బ్యాంకు (ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)ను మోసగించి, బ్యాంకుకు నష్టం కలిగించారన్న అభియోగంపై సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. స్టీల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు, విస్తరణ పేరుతో కంపెనీ డైరెక్టర్లు, ఇతర నిందితులు బ్యాంకు నుంచి టర్మ్ లోన్లు, వర్కింగ్ క్యాపిటల్ తీసుకున్నారు. అయితే, అర్హత కంటే ఎక్కువ రుణాలు పొందేందుకు నకిలీ స్టాక్ స్టేట్‌మెంట్లు, తప్పుడు ఆర్థిక నివేదికలు, ఫోర్జరీ పత్రాలను బ్యాంకుకు సమర్పించినట్లు విచారణలో తేలింది. తీసుకున్న రుణాలను వ్యాపార అవసరాలకు వాడకుండా.. ఇతర మార్గాల్లో దారి మళ్లించినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. సంబంధిత సంస్థల ద్వారా లావాదేవీలు జరిపినట్లు రికార్డులు సృష్టించి, కంపెనీ టర్నోవర్‌ను కృత్రిమంగా పెంచి చూపించారు. ఇలా మోసపూరిత మార్గాల ద్వారా సుమారు రూ.46.52 కోట్ల మేర నేరపూరిత ఆదాయాన్ని ఆర్జించినట్లు అధికారులు గుర్తించారు. ఇందులో బ్యాంకు ఇప్పటికే రూ.15.52 కోట్లను రికవరీ చేసింది. మిగిలిన మొత్తానికి సంబంధించి.. ప్రస్తుతం మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద రూ.26.86 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసినట్లు ఈడీ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

# జోకుడులో జోరు పెరిగింది

మొదటి పేజీ తరువాయి

తప్పేమి లేదు గాని ఒకే జాతిని కావాలని అణిచివేస్తే దాన్ని ప్రజలు ఎలా చూడాలన్నారు. అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి పరంగా చూసుకుంటే మాదిగ సామాజిక వర్గం చిట్టచివరి స్థాయిలో ఉందని గుర్తు చేశారు.అయినప్పటికీ ప్రభుత్వాన్ని జోగడం మాత్రం తగ్గడం లేదన్నారు.రాజకీయ ఎదుగుదలలో మాదిగ జాతిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వెన్నుపోటు కొడుతుందని హేళన చేశారు.ఒకవైపు పేదల ఇండ్లను ఆకారణంగా కూల్చివేస్తుంటే ఉద్యోగ సంఘాలు ఒకరి మీద మరొకరు పోటి పడి ప్రభుత్వాన్ని మెచ్చుకుంటుండడం దిగజారుడుతనానికి నిదర్శనంగా ఉందన్నారు. మాదిగ జాతిలో అన్ని ప్రభుత్వ శాఖలలో అరకొర పదవులు దక్కించుకున్న పెద్ద మనుషులు వ్యవస్థల నిర్వీర్యానికి ప్రభుత్వాన్ని జోకే క్రమంలో గులాంగిరితనానికి మరిగిపోతున్నారే తప్ప వాళ్ల వల్ల సొంత జాతి వర్గీయులకు కానీ వ్యవస్థలకు గాని ఎలాంటి ఉపయోగమేమీ లేదు అన్నారు.పైగా మేధావుల సమావేశాలు అంటూ కొన్ని వర్గాలు ఉద్యమ సమావేశాలు అంటూ మరికొన్ని వర్గాలు సామాజిక సమావేశాలు అంటూ ఇంకొన్ని వర్గాలు ప్రభుత్వ పనితనాలపై మెరుపు వేగంతో ప్రశంసలు కురిపిస్తుండడం మాదిగ ఉద్యోగుల ప్రవర్తన బరితెగింపు తనంలో పై స్థాయికి చేరిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులం ఏదైనా ఉందంటే అది కేవలం మాదిగ కులమేనని సుమారుగా 54 లక్షల మంది మాదిగలు తెలంగాణ రాష్ట్రంలో ఉంటుండగా అన్ని విధాల వెనుకబాటు తనాన్ని అనుభవిస్తున్నది కూడా మాదిగలేనని స్పష్టంగా వెల్లడించారు.మాదిగ జాతి గణాంకాల అభివృద్ధిని పసిగట్టకుండా అణచివేతను గుర్తించకుండా రాజకీయ నిర్మూలనను పరిగణలోనికి తీసుకోకుండా పద్ధతి తప్పుతున్న ప్రభుత్వ పెద్దలను తెగ పొగిడేస్తుండడం సిగ్గు కరంగా ఉందన్నారు.మసక బాసిన పరిపాలనలో మాదిగల అస్తిత్వం ఎవరికి తాకట్టు పెట్టబడుతుందో గమనించాల్సిన అవసరం ఉందన్నారు.జాతి ప్రయోజనాల కోసం పాటుపడలేని పెద్ద మనుషులంతా పదవుల కోసం ప్రభుత్వ నాయకుల కాళ్ల వేళ్ళ మొక్కుతూ రాజకీయ నాయకుల జపం పాడుతున్నారని హేళన చేశారు.ఉద్యమాల కాడ మాదిగలు పోరాటాల కాడ మాదిగలు ప్రాణ త్యాగాల కాడ మాదిగలు, అక్రమ కేసులు అనుభవిస్తున్నది మాదిగలు, భరించరాని అణిచివేతను భరిస్తున్నది మాదిగలు, పోలీసులచే సావు దెబ్బలు తింటున్నది మాదిగలు, రాజకీయ నాయకుల కక్ష సాధింపుల్లో నలిగిపోతున్నది మాదిగలు, ఈ విధంగా చెప్పుకుంటూ పోతే 100 రకాల కుట్రలకు కక్ష సాధింపు చర్యలకు బలైపోతున్న మాదిగ యువత మాదిగ ఉద్యమకారులు మాదిగ మేధావులు మాదిగ జర్నలిస్టులు అన్ని విధాలుగా నష్టాలను చవిచూస్తున్నప్పటికిని చదువుకున్న మేధావులు ఆచార్యులమని తెలుపుకునే తెలివిగలవారు మాదిగ ఉద్యోగులు మాదిగ ఉద్యోగ మేధావులు అందరూ కలిసికట్టు ప్రభుత్వాన్ని నాయకులను జోకు డులలో మునిగితేలి పోతున్నారని తీవ్రంగా మందలించారు. కొంతమంది మేధావులు ప్రభుత్వ నాయకుల ఇండ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఇదంతా కేవలం వాళ్ల తరాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచుకోవడం కోసం రాజకీయ నాయకుల జపం పాడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.దేశవ్యాప్తంగా కుల నిర్మూలన జరగడం అనేది బ్రహ్మ తరం కూడా కానేరదు అనేది ఎంత నిజమో మాదిగల హక్కులను కాలరాస్తూ మాదిగల కన్నా హీనమైన స్థితికి దిగజారి ఈడబ్ల్యూఎస్ ఉద్యోగాలు పొందుకుంటున్న సంపన్నులు భిక్షాటన చేసుకునే వాళ్ళ కన్నా కిందిస్థాయికి దిగజారి బతుకుతున్నారని గుర్తు చేశారు.తప్పును తప్పు ఒప్పును ఒప్పు అనలేని మాదిగ జర్నలిస్టులు ప్రభుత్వంపై పడి రాస్తున్నారని అలాంటి వాళ్ళ వల్లే మాదిగ జాతి విలువలు పూర్తిగా వీక్షించిపోతున్నాయన్నారు.పరిసరాల ప్రభావంతో కొంత శాతం పరిస్థితుల ప్రభావంతో మరికొంత శాతం మాదిగలు వెనుక బాటుతనాన్ని అనుభవిస్తున్నప్పటికీ మాదిగ జాతి ఎక్కువ శాతం అణిచివేతకు గురవుతున్నది మాత్రం వాస్తవం అన్నారు. మాదిగ జాతీయులు నిజాయితీపరులన్న సంగతిని మర్చిపోవద్దు అన్నారు.ఉద్యమస్ఫూర్తికి నిదర్శనంగా ప్రజారక్షణ పోరాటాల్లో ప్రాణత్యాగాలని సైతం లెక్కచేయకుండా ముందుకు దూసుకుపోగల సమర్థవంతమైన నాయకులు సమర్థవంతమైన మేధావులు సమర్థవంతమైన ఉద్యమకారులు మాదిగ జాతిలో కోకోల్లలం కలరని అయినప్పటికీ మాదిగ జాతి వెనుకబడడానికి కారణం కేవలం అణిచివేతే అన్న సంగతిని పక్కాగా గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాల లబ్ధికోసం ప్రభుత్వాలను జోకడం వేషరతుగా మానుకోవాలని హితవు పలికారు.మాదిగ మేధావులు అందరూ భజనపరులుగా మారిపోతున్నారని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నాయన్నారు.రాష్ట్రవ్యాప్తగా ఎస్సీ వర్గీకరణ అనేది పూర్తిస్థాయిలో ఇప్పటికీ అమలు కావడం లేదని కేవలం మాదిగ ఉద్యోగులకు లాభం జరిగితే జాతి మొత్తం బాగుపడ్డట్టే నన్న విధంగా సభల్లో మాదిగ ఉద్యోగ సంఘాలు సమావేశాల మీద సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ ప్రభుత్వాన్ని పొగిడే పనినే ఉద్యోగంగా పెట్టుకుంటున్నారన్నారు. కొంతమంది మాదిగ ఉన్నతాధికారులు జాతిలో పుట్టామని సోయే లేకుండా రాజకీయపు రంగును పులుముకోవడం కోసం ప్రయత్నిస్తున్నారని వాళ్లంతా వయస్సు పైబడిన వారే అన్న సంగతిని మర్చిపోకూడదన్నారు.పదవి విరమణ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్ కు సంబంధించిన డబ్బులు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఖజానా లేనప్పుడు ఉద్యోగ పదవీ విరమణ వయోపరిమితిని ఎందుకు నియంత్రించలేకపోతున్నారని గుర్తు చేశారు.చిట్టచివరగా తెలంగాణ ప్రభుత్వం మాదిగలను రాజకీయంగా చావు దెబ్బ కొడుతుందని తీవ్రంగా హెచ్చరించారు.ప్రభుత్వంలో ఉన్న ఒకరిద్దరు పెద్దలు మాదిగ జాతికి చేస్తున్న మేలు ఏమిటో ప్రజలకు తెలియజేయండంటూ సూటిగా ప్రశ్నించారు.మాదిగల అభివృద్ధికి సహకరించని ప్రతి ఒక్కడు మూర్ఖుడేనన్నారు. ఇకనైనా జోకులు మాని రాకుడుకు పని పెట్టండి అంటూ హితవు పలికారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూములు కబ్జాలు చేయబడుతూ మాయమైపోతున్నాయని భూదాన్ భూములు లక్ష 15 వేల ఎకరాలు ఉంటుండగా అందులో కేవలం దళితులకు సంబంధించిన భూములు ప్రధానంగా మాదిగలు జీవనం గడుపుతున్న భూములను మాత్రమే ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటూ కట్టబడి ఉన్న ఇండ్లను కూడా కూల్చివేస్తూ ఆనందం పొందుతుందని ఇలాంటి సంఘటనలను మాదిగ మేధావులు మాదిగ ఉద్యోగులు మాదిగ అధికారులు పసిగట్టకుండా తెల్లారి లేచింది మొదలుకొని ప్రభుత్వాన్ని జోకుడు ,నాయకులను పొగుడుడు, సొంత సామాజిక వర్గాన్ని , మాదిగల హక్కుల కాలరాతలో మాదిగలే ప్రత్యక్ష సాక్షులుగా నిలబడుతూ ఇలాంటి దుచ్చర్యలు ఏవైతే ఉన్నాయో వాటిని ఇకనైనా మానుకొండని పిలుపునిచ్చారు.

# ఎన్‌సీసీతో క్రమశిక్షణ - రక్షణ దళాల్లో అవకాశాలు

**వర్ధన్నపేట జెడ్పీహెచ్ఎస్‌లో ఎయిర్ వింగ్ ఎన్‌సీసీ యూనిట్ సందర్శన.**
**క్యాడెట్లకు 'ఏ' సర్టిఫికేట్ ప్రాముఖ్యత వివరించిన కమాండింగ్ ఆఫీసర్ ఆశిష్ భాస్కర్ ధనకే**



**మార్చి 06 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)**

ఎన్‌సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా రక్షణ దళాల్లో అవకాశాలను కల్పిస్తుందని ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్, గ్రూప్ కెప్టెన్ ఆశిష్ భాస్కర్ ధనకే అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 4(టి) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ యూనిట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ శిక్షణ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను పెంపొందిస్తుందని తెలిపారు. ఎన్‌సీసీ ద్వారా రక్షణ దళాల్లో చేరేందుకు మంచి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పాఠశాల అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ ఎన్. మనుజేందర్ రెడ్డి సేవలను ఆయన కొనియాడారు. అదేవిధంగా ఎన్‌సీసీ మొదటి సంవత్సరం క్యాడెట్లతో సమావేశమై 'ఏ' సర్టిఫికేట్ ప్రాముఖ్యతను వివరించారు. ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రత్యేక అనుభూతిని అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత శ్రీనివాస్ మాట్లాడుతూ వర్ధన్నపేట మండల విద్యార్థులు ఎన్‌సీసీ అవకాశాలను వినియోగించుకునేలా పాఠశాలలో అడ్మిషన్లను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ ఎన్. మనుజేందర్ రెడ్డి మాట్లాడుతూ యూనిఫాం సేవల్లో శిక్షణ పొందుతున్న నేటి క్రమశిక్షణ గల క్యాడెట్లే రేపటి బాధ్యతాయుత పౌరులని తెలిపారు.అనంతరం ఆపరేషన్ 'సింధూర్'లో పాల్గొని విజయవంతంగా సేవలందించిన గ్రూప్ కెప్టెన్ ఆశిష్ భాస్కర్ ధనకేను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీసీఐ శీతల్ రాణా, సర్జెంట్ జడేజా, సర్జెంట్ రెడ్డి, ట్రైనింగ్ ఐసీ అశోక్ కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, అశోక్, కుమారస్వామి, దేవయ్య, రజని ప్రియదర్శిని, కళ్యాణి, సునీత, మంజు సుప్రియ, వెంకన్న, జయంజలి, సుధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై వర్ధన్నపేటలో సమీక్ష

**99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలకు శ్రీకారం**
**గ్రామాల్లో శుభ్రతపై దృష్టి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**



**మార్చి 06 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల అమలు పై వర్ధన్నపేట మండలంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీమతి జి. వెంకటరమణ ఎంపీడీఓ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ పంచాయతీల్లో రోజువారీగా చేపట్టాల్సిన పారిశుధ్య కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, ఫాగింగ్ నిర్వహణ, దోమల నివారణ చర్యలు, ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పించడం వంటి అంశాలను క్రమబద్ధంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఎంపీడీఓ వెంకటరమణ స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామీణాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, గౌరవ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని గ్రామాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. గ్రామాల్లో పారిశుధ్యం, ప్రజారోగ్యం కాపాడటమే లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# రాపోల్ రైతులకు అండగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**రైతులకు రైతు బంధు వేసే ఆలోచన లేదు కానీ, రైతుల భూములను దోచుకునే ఆలోచనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉంది**
**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న ఇండస్ట్రియల్ పార్క్ కోసం 1200 వందల ఎకరాల భూమి కోల్పోతున్న రాపోల్ కాల్లాపూర్ రైతులు**



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాపోల్, కల్లాపూర్ గ్రామ రైతులకు అండగా ఉంటాం అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు, ఉన్నత అధికారుల దగ్గరకి వెళ్లి, న్యాయ పోరాటం చేస్తాం అని, రైతులు ఎవరు అధైర్య పడొద్దు అని, ప్రభుత్వంలో కోట్లడడానికి అయినా సిద్ధంగా ఉన్నాం అని, కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. పేదల ఇల్లమీదికి బుల్డోజర్లు, రైతుల భూములను దోచుకోవడం తప్ప, రైతులకు, ప్రజలకు మంచి చేద్దాం అనే ఆలోచల లేదు అని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెప్తారు అని, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం






**మాదారంలో భారీ అవగాహన సదస్సు**
**ముఖ్య అతిథులుగా హాజరైన ఈగల్ టీం డైరెక్టర్ సందీప్ శాండిల్య, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ 'పిల్లల భద్రత - డ్రగ్స్ కు అడ్డుకట్ట' పై పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదారం గ్రామంలో ఈరోజు భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఈగల్ టీం డైరెక్టర్ సందీప్ శాండిల్య ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ శాండిల్య మాట్లాడుతూ.. డ్రగ్స్ అనే మహమ్మారి పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత సరదాగా ప్రారంభమయ్యే చిన్న చిన్న అలవాట్లు కాలక్రమేణా ప్రాణాంతకమైన వ్యసనాలుగా మారి, వ్యక్తిగత జీవితంతో పాటు సమాజాన్ని కూడా సర్వనాశనం చేస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా పసిపిల్లలను డ్రగ్స్ ఊబిలోకి దించడం అనేది క్షమించరాని నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ అలవాట్లను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. డ్రగ్స్ అనేది కేవలం ఒక వ్యక్తిగత సమస్య కాదని, ఇది ఒక 'ఆర్గనైజ్డ్ క్రైమ్' (వ్యవస్థీకృత నేరం) అని అభివర్ణించారు. మన రాష్ట్ర అభివృద్ధిని, దేశ భవిష్యత్తును దెబ్బతీయడానికి శత్రువుల చేతిలో డ్రగ్స్ ఒక మారణాయుధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు ఈ విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో డ్రగ్స్ సరఫరా లేదా వాడకం గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా, విద్యార్థుల భద్రతపై దృష్టి సారిస్తూ వారికి 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్' పై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే తమకు ఎదురయ్యే అసౌకర్యాలను గుర్తించి, ధైర్యంగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలే తప్ప పక్కదారి పట్టకూడదని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక మరియు ఆర్థిక నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం అదనపు ఎస్పీ కృష్ణ మూర్తి, జిల్లా అదనపు ఎస్పీ బీ. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారులు, ఈగిల్ టీం సిబ్బంది,మాదారం గ్రామం సర్పంచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధుల కోసం సేవా హస్తం






**స్వయంకృషి వృద్ధాశ్రమానికి 16 మంచాలు అందజేసిన రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్**

**వరంగల్, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ అఫ్ వరంగల్ సెంట్రల్ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. మూడవ డివిజన్ ములుగు రోడ్డులోని స్వయంకృషి మహిళా సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో వృద్ధులు నేలపైనే పడుకుంటున్నారని తెలిసి, వారికి 16 మంచాలను దాదాపు రూ.1 లక్ష వ్యయంతో దాతల సహకారంతో అందజేసింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మదూరు గణేష్ మాట్లాడుతూ, వృద్ధులు సౌకర్యంగా విశ్రాంతి తీసుకునేలా చేయడం తమ బాధ్యతగా భావించి వెంటనే స్పందించామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 40 వేలకుపైగా రోటరీ క్లబ్బులు, లక్షలాది సభ్యులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ సంస్థలో భాగంగా వరంగల్ సెంట్రల్ క్లబ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని అన్నారు. గత ఎనిమిది నెలల్లోనే దాదాపు రూ.10 లక్షల వ్యయంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు. పేద మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు సైకిళ్లు, శుద్ధి చేసిన తాగునీటి కోసం వాటర్ ప్లాంట్, అవసరమైన ప్రాంతాలకు ఫ్రిడ్జ్‌లు, వాటర్ కూలర్లు అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. అదేవిధంగా ఆసుపత్రుల్లో రోగులకు ప్రోటీన్ పౌడర్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఎప్పుడైనా వైద్య సహాయం అవసరమైతే ఆర్.టి.ఎన్ దేవ మహేందర్ కుమారులు డాక్టర్ విశాల్ రాజ్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ సాహస రాజా జేపీఎన్ రోడ్డులోని దేవ హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పొన్న హరినాథ్, కోశాధికారి బండారు కుమారస్వామి, ప్రముఖ సభ్యులు తోట సంపత్ కుమార్, బేతి అశోక్ బాబు, జూలూరి కృష్ణమూర్తి, వద్నాల సదానందం, దేవ మహేందర్, పోరండ్ల రత్నాకర్, నాయిని అనిల్, కిరణ్, బేతి రాజేందర్, వేణు తదితరులు పాల్గొన్నారు. స్వయంకృషి సేవా సొసైటీ ప్రతినిధులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు మరియు లబ్ధిదారులు రోటరీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇద్దరు లేదా ఆపై సంతానానికి 25,000 ప్రోత్సాహకం!




**(ఆంధ్రప్రదేశ్ జై భీమ్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ సంతానం ఉన్న కుటుంబాలకు కాన్పు సమయంలో 25,000 ప్రోత్సాహకం ఇవ్వనున్నారు. ముఖ్య ప్రయోజనాలు: 5 సంవత్సరాల పాటు నెలకు 1,000, 18 ఏళ్ల వరకు ఉచిత విద్య, 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పేటర్నల్ లీవ్, ఉద్యోగులకు 15 రోజుల వెల్నెస్ లీవ్, ఆరోగ్య నిధి కింద 50,000.

## 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా హనుమకొండలో నాలుగు దశల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు

**మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ఉచిత పరీక్షలు, నిపుణుల వైద్య సేవలు**
**డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య**

**హన్మకొండ, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లాలో మార్చి 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు నాలుగు దశలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ ఏ. అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, సీజనల్ వ్యాధుల నియంత్రణకు సన్నద్ధత చర్యలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరియు ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆయన వివరించారు. మొదటి దశలో ఈ నెల 6వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్పెషలిస్ట్ వైద్యులచే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ శిబిరాలలో ఎంజీఎం ఆసుపత్రి మరియు ప్రసూతి ఆసుపత్రుల నుండి స్త్రీ వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్లు, కంటి వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు సేవలందిస్తారని చెప్పారు. అవసరమైన అన్ని వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయని, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు కూడా చేపడతామని పేర్కొన్నారు. అలాగే ఆర్బిఎస్కె బృందాల ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకు చెందిన పిల్లల వైద్య నిపుణులు, కంటి, దంత వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో స్త్రీ వైద్య నిపుణుల సేవలు కూడా అందుబాటులో ఉంటాయని, విద్యార్థులకు వైద్య పరీక్షలతో పాటు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరియు సీపీఆర్ పై అవగాహన కల్పించబడుతుందని వెల్లడించారు. ఈరోజు అయినవోలు పిహెచ్సీలో నిర్వహించిన మొదటి వైద్య శిబిరాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మార్చి 7న కడిపికొండ, 9న కమలాపూర్, 10న కొండపర్తి, 11న ముల్కనూర్, 12న శాయంపేట, 13న సిద్దాపూర్, 14న ఉప్పల్, 16న వేలేరు, 17న దామెర, 18న హసన్పర్తి, 20న వంగర, 23న రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించబడతాయి. పట్టణ పరిధిలో మార్చి 24న బోడగుట్ట, 25న లష్కర్ సింగారం, 26న పెద్దమ్మగడ్డ, 28న పోచమ్మకుంట, 30న సోమిడి మరియు వడ్డేపల్లి, 31న తిరిగి పోచమ్మకుంట, వడ్డేపల్లిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడతాయని తెలిపారు. మహిళా సమాఖ్యలకు చెందిన సభ్యులకు 30 రకాల నిర్ధారణ పరీక్షలు కూడా నిర్వహించబడతాయని, సంబంధిత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య విజ్ఞప్తి చేశారు.

## తేదీ 6-3-2026 రోజున 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావుపూలేనగర్ లో శనిగరం సరోజన నివాసినీ

**గ్యాస్ సిలిండర్ పేలిఇల్లు దగ్ధం**

**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**





ప్రభుత్వం ఆదుకోవాలి సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ ఈరోజు ఉదయం సుమారుగా 10:30 గంటలకు రోజువారి దినచర్యలో భాగంగా తమ యొక్క ఇల్లును శుద్ధి చేసుకుని రోజువారి కూలీగా జీవిస్తున్న సరోజన గారు ఇంటికి తాళం వేసి కూలి పనికి వెళ్లడం జరిగింది. ఆ తర్వాత ఇంటిలో నుండి పొగ వస్తు గ్యాస్ సిలిండర్ లీక్ అయి పెద్ద ఎత్తున ఇల్లు మొత్తం మంటలతో కాలిపోవడం కాలనీలో ఉన్న ప్రజలందరూ అక్కడికి చేరి ఫైర్ స్టేషన్ ఫోన్ చేయగా అక్కడికి వచ్చి పోలీస్ డిపార్ట్మెంట్, మరియు స్థానిక ప్రజల సహకారంతో మంటలను ఆర్పి వేయడం జరిగింది. మంటలు ఆర్పి వేస్తున్న సమయంలో గ్యాస్.. ఎక్కువ లీకై మంటలు ప్రమాదవశాత్తు ఎక్కువగా ఫైర్ కావడం వలన స్థానికంగా ఉన్న హనుమకొం.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# భద్రకాళీ దేవస్థానానికి నూతన ధర్మకర్త ప్రమాణస్వీకారం

### సిరివోలు శ్రీధర్రావు బాధ్యతల స్వీకారం



**వరంగల్, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానానికి నూతన ధర్మకర్తగా సిరివోలు శ్రీధర్ రావు బాధ్యతలు స్వీకరించారు. దేవాలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి రామల సునీత ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, మయూరి రామేశ్వరరావు, అనంతుల శ్రీనివాస్, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, పర్యవేక్షకులు జి. కాంతికుమార్, హరినాథ్ తదితర సిబ్బంది, బంధుమితులు, భక్తులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం దేవాలయ చైర్మన్ డా. శివసుబ్రహ్మణ్యమ్ నూతన ధర్మకర్త శ్రీధర్ రావును శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధికి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన ధర్మకర్త సిరివోలు శ్రీధర్ రావు మాట్లాడుతూ దేవాలయ పరిపాలనను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తూ భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. దేవాలయ అభివృద్ధి, సేవా కార్యక్రమాల విస్తరణకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆరు వారాల స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు ప్రారంభం







**వరంగల్, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగంలోని సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) ఆధ్వర్యంలో 6 వారాల (40 రోజుల) "స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్" కోర్సును నిర్వహించనున్నట్లు సెంటర్ సంచాలకులు డా. ఆర్. మేఘనా రావు తెలిపారు. మార్చి 23 నుంచి మే 1 వరకు ప్రతి రోజు సాయంత్రం సమయంలో విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగంలోని సి ఈ.ఎల్.టి సెల్‌లో ఈ తరగతులు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈ కోర్సు ద్వారా మాట్లాడే ఇంగ్లీష్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రజెంటేషన్ మరియు ఇంటర్వ్యూ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర సిబ్బంది, గృహిణీలు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు మార్చి 20లోపు దరఖాస్తు రూపంలో లేదా గూగుల్ ఫార్మ్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కోర్సు ఫీజు విశ్వవిద్యాలయ విద్యార్థులకు రూ. 200, ఇతరులకు రూ. 1500గా నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ ఝఝఝ.ఝుఝఝఅఝు.ఖఝ.ఐఅ? ను సందర్శించాలని డా. మేఘనా రావు సూచించారు.

# అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయను

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదన్న ముఖ్యమంత్రి

### మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ

### మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయనని, అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామని అన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే సన్న బియ్యం ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫామ్ హౌస్‌లో పడుకునే వారికి పేదవారి కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. మన ప్రాంతాన్ని మనం అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. అందర్నీ కలుపుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

# రాజకీయ నాయకులు-అధికారులు-పరిశుభ్రత కార్మికులు ఒకే వేదికపై

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో సమిష్టి భాగస్వామ్యానికి పిలుపు






**వరంగల్, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ రాష్ట్రవ్యాప్తంగా వేగంగా కొనసాగుతోంది. పట్టణాలు, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి) ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమం ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , బల్దియా మేయర్ గుండు సుధారాణి , హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. రాజకీయ నాయకులు, అధికారులు, పరిశుభ్రత కార్మికులు ఒకే వేదికపై నిలిచి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా మారింది. మున్సిపల్ సిబ్బందితో కలిసి శుభ్రపరిచే పనుల్లో నేరుగా పాల్గొని పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి మార్గదర్శకమని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందేందుకు మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ నగర పరిశుభ్రతలో పరిశుభ్రత కార్మికుల పాత్ర అత్యంత ముఖ్యమని కొనియాడారు. వారి కృషి వల్లే నగరం శుభ్రంగా ఉంటోందని పేర్కొంటూ, ప్రజలు కూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సహకరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో పట్టణాభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సానిటరీ సిబ్బంది, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక విజయవంతం కావాలంటే ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడూ బాధ్యతగా వ్యవహరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్, హనుమకొండ.డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బిఆర్ఎస్







**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

చేవెళ్ల సాక్షిగా మోసం చేసి,ఎస్సీ ఉద్యోగులతో సన్మానాలా? కాంగ్రెస్ పాలనలో ప్రగతి కుంటుబడింది డైవర్షన్ డ్రీమాలో భాగమే 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాం రాష్ట్రాన్ని దోపిడి చేసిన పొంగులేటి రాజీనామా చేయాలి. చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ ఎస్టీ ప్రజలను మోసం చేసి, ఈ రోజు ఏ ముఖం పెట్టుకొన్న శిల్పకళావేదికలో రేవంత్ రెడ్డి ఎస్సీ ఉద్యోగుల చేత సన్మానం చేయించుకుంటున్నారని డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీలకు ఏం చేశారో శిల్ప కళా వేదికగా ఎస్సీ ఉద్యోగులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 12 లక్షల ఆర్థిక సాయం,18 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల హామీలు ఏమయ్యాయో వివరణ ఇవ్వాలని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ రోజు హనుమకొండ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరుతో ప్రజల అటెన్షన్ డైవర్షన్ చేసే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రగతే లేనప్పుడు,ప్రగతి ప్రణాళిక ఎందుకంటూ ఎద్దేవా చేశారు. రాంజీ నగర్ గ్యాంగ్ అటెన్షన్ డైవర్ట్ చేసి బంగారం ఎత్తుకోపోయినట్టు.. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చే కార్యక్రమమే ప్రగతి ప్రణాళిక కార్యక్రమమని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రజల దృష్టిని మార్చే ప్రయత్నమే చేస్తుంది.కాళేశవరం కూల్చి పిసి ఘోష్ కమీషన్ వేసింది. విద్యుత్ కుంభకోణం జరిగిందని చెప్పి, జస్టిస్ నరసింహరెడ్డి కమీషన్ వేసి కాలయాపన చేసింది. మొబిలిటీ వ్యాలీ పేరుతో రాష్ట్ర స్థాయిని పెంచాలని చూస్తే,కేటీఆర్ గారిపై ఫార్ములా ఈ రేస్ కేసు పెట్టారు. నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని నిలదీసినందుకు హరీష్ రావు పైన కేసులు పెట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సుదీర్ఘంగా ధారావాహిక లా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రతి చేసే పనులే, 99 రోజుల ప్రణాళికలో చేయాలని చెపుతున్నారు. సానిటేషణ్, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయడం,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి మొదలైనవి అన్ని అధికారులు రోజూ చేసే పనులు. అందుకె ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుంది ప్రభుత్వం.కొత్తగా 99 రోజుల ప్రణాళికలో ఏముంది. కాంగ్రెస్ పాలకులు ఇంకా పరిపాలన ఎలా చేయాలో నేర్చుకోవడం లేదు. అధికారులందరూ పాలకుల చుట్టూ తిరిగేలా ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమం రూపొందించారన్నారు. కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు,ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. కేసిఆర్ పదేళ్ల పాలనలో అనేక విప్లవాత్మక పథకాలు పెట్టి ప్రగతి సాధించారు. ఆనాటి ప్రగతి గురించి దేశవ్యాప్తంగా చర్చించుకున్నారు. కళ్యాణలక్ష్మి, రైతు బంధు, మన ఈరు మన బడి,మిషన్ భగీరథ, దళిత బంధు, ఇలా ఎన్నో పథకాలు పెట్టారు కేసిఆర్ గారు. ఈ రోజు మానుకోటలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి వచ్చారు. కొత్వాల్ గూడలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పేరుతో గుట్టలు నాశనం చేసి కంకర సప్లయ్ చేస్తూ,రాష్ట్ర వనరులను దోచుకుంటూ ప్రగతి గురించి మాట్లాడుతారా? రాష్ట్రంలో ఇతర క్రషర్లకు వివిధ రకాలైన అనుమతులు లేవని అధికారులు నోటీసులు ఇస్తున్నారు, కానీ పొంగులేటికి చెందిన క్రషర్ కంపెనీలకు ఎందుకు ఇవ్వడంలేదు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పేరు రాసి ఉన్న కంటైనర్లకు... బిఆర్ఎస్ నాయకులు వస్తున్నారని రాత్రికి రాత్రే కలర్ వేసి తూడ్చే ప్రయత్నం చేశారు. పేర్లను తుడిచినట్టుగా,మీరు చేసిన దోపిడి తుడవలేరన్నారు. వెలుగుమట్లలో 2 వేల పేద కుటుంబాల ఇళ్లను కూల్చి రోడ్డు పై పడేశారు. 4 వేల మంది పోలీసుల సహాయంతో వెలుగుమట్లను గాజా గా మార్చారు. పేదలను పేయిడ్ బ్యాచ్,ల్యాండ్ మాఫియా అన్నారు. అలాంటి మీరు ప్రజా పాలన ప్రగతి గురించి మాట్లాడడం సిగ్గుచేటు. 300 కోట్ల విలువైన భూమిని కబ్జా చేస్తే,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకును గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేస్తే సిఐ ను ట్రాన్స్ఫర్ చేశారని గుర్తు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమ్మక్క సారక్క జాతర పనుల కాంట్రాక్టులు తీసుకొని నాసిరకం పనులు చేసి దోచుకున్నారని విమర్శించారు. భూ భారతి పేరుతో మీ సేవ కేంద్రంగా వందల కోట్ల దోపిడి జరిగిందని జనగామలో బయటపడిందని పేర్కొన్నారు. అందుకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలి. ప్రగతి ప్రణాళిక గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదన్నారు. ఆగస్టు 26 2023లో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో... మల్లిఖార్జున ఖర్గేను తీసుకొచ్చి ఎస్సీ,ఎస్టీలను లను మోసం చేశారు.ఆనాడు పూజా ఒడంబడిక పేరుతో బహుజన వర్గాలను మోసం చేసినట్టే, చేవెళ్ల పేరుతో ఎస్సీ ఎస్టీలను మోసం చేశారు. ఎస్సీలకు 12 రకాల హామీలు ఇచ్చారు. 12 లక్షల ఆర్థిక భరోసా అన్నరు ఒక్క పైసా ఇవ్వలే. రాజీవ్ యువ వికాసం అప్లికేషన్లు తీసుకొని చెత్తబుట్ట వేశారు. ఎస్సీలకు ఇల్ల స్థలాలు ఇచ్చి, 6 లక్షలు ఇస్తామని చెప్పి,ఒక్కరికీ ఇవ్వలేదు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18% కాంట్రాక్టలు ఇస్తామన్నారు. ఎంతమందికి ఇచ్చారు? కేసిఆర్ హయాంలో వేల మంది ఎస్సీలు కాంట్రాక్టర్లు అయ్యారు. ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ యూనియన్ పేరుతో జీవో తెచ్చి కాంట్రాక్టులు పేదలకు రాకుండా దూరం చేశారు. ఈ రోజు అదే ఎస్సీ ఉద్యోగులతో శిల్ప కళా వేదికలో కృతజ్ఞత సభ పేరుతో ఎస్సీలతో సన్మానం చేయించుకుంటున్న రేవంత్ రెడ్డి,ఎస్సీ ఎస్టీలకు ఎన్ని కాంట్రాక్టులు ఇచ్చారో చెప్పాలి. ఎస్సీ కార్పొరేషన్ కింద పేదలకు 1500 కోట్లు రుణాలు ఇస్తామన్నారు.ఎంత మందికి రుణాలు ఇచ్చారో చెప్పాలి. అసైన్డ్,పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి,హైదరాబాద్ చుట్టుపక్కల ఎస్సీ భూములన్నీ రేవంత్ రెడ్డి బ్రదర్స్ కబ్జా చేస్తున్నారు. పీజీ చేస్తే లక్ష, పి హెచ్డి చేస్తే 5 లక్షలు ఇస్తామన్నారు,ఒక్క విద్యార్థికైనా ఇచ్చారా? ఒక్కరికీ ఇవ్వలే. 125 పైగా విద్యార్థులు గురుకులాల్లో చనిపోయేలా చేశారు. విదేశీ విద్యకు కేసిఆర్ ఇచ్చిన దానికంటే ఎక్కువ డబ్బు ఇస్తామన్నారు. మరో పక్క ఆకునూరి మురళితో గురుకులాలలను బంద్ చేస్తామని చెప్పిస్తున్నారు. ఆనాడు కేసిఆర్ వరంగల్ కు 4 గురుకుల డిగ్రీ కాలేజీలు తెచ్చారు.కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గురుకుల డిగ్రీ కాలేజీలు వద్దు అంటుంది. ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసి,ఎస్సీ ఎస్టీ బిసి పేద వర్గాల విద్యార్థులను కూలీలుగా తయారుచేయాలని కుట్ర చేస్తుందన్నారు.ఒక పక్క ఎస్సీ ఎస్టీలకు ద్రోహం చేస్తూ,మరోపక్క ఏ ముఖం పెట్టుకొని ఎస్సీ ఉద్యోగుల చేత శిల్పకళా వేదికలో ఈ రోజు సన్మానం చేయించుకున్నారని నిలదీశారు. వరంగల్ లో భద్రకాళి దేవాలయం వద్ద పేదలు హోటళ్లు పెట్టుకుంటే కుడా అధికారులు కూల్చేశారు. కానీ హైదరాబాద్ లో మల్లు రవికి అప్పనంగా 8 కోట్ల భూమిని అప్పగించారు. చెరబండరాజు కాలనీ వాసులను ఖాళీ చేపిస్తున్నట్టు, హైడ్రా అధికారులు ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి ఇంటిని ఎందుకు కూలగొట్టడంలేదు? ఖాజీపేటకు ఎన్నో సంవత్సరాల తర్వాత రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చింది. ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగం రాకుండా పోతే న్యాయం జరగదు. మహారాష్ట్ర లాతూర్ రైల్వే కోచ్ పెట్టి 70 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇచ్చారు.ఖాజీపేటలో ఎందుకు ఇవ్వరు? పివి నరసింహారావు ప్రధాని గా ఉన్నప్పటి నుండి ఇప్పటివరకు రాలేదు కానీ, కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడి,పార్లమెంట్ లో కేంద్రంపై ఒత్తిడి తేవడం వల్ల రైల్వే కోచ్ సాధ్యమైంది. కేసిఆర్ 160 ఎకరాల భూమి ఇచ్చి రైల్వే కోచ్ ఏర్పాటుకు కృషి చేశారు. బిహార్ యుపి లో కంపెనీలు పెడితే స్థానికులకు ఉద్యోగాలు ఇస్తున్నారు. అక్కడివారికి ఇచ్చినట్టు ఇక్కడ కూడా ఇవ్వాలి. మాజీ కుడా చైర్మెన్ యాదవ రెడ్డి,కార్పొరేటర్లు ఇమ్మడి రాజు,జన్ను జకర్య,గబ్బెట శ్రీను, మంద శ్యాం,జంపన్న, చక్రి,సదాంత్, పూర్ణచందర్,ప్రశాంత్,మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాస రెడ్డి: అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి






### ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికపై సమీక్ష

**మహబూబాబాద్, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు సమగ్ర ప్రణాళికతో కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన “ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యక్రమంపై ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశంలో ఆయన అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితర ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను నాలుగు దశల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. అధికారులు శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజలకు సేవలను మరింత చేరువ చేయాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన సిబ్బందిని నియమించి మారుమూల గ్రామాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినియోగంలో లేని వైద్య పరికరాలను తొలగించి, ఆధునిక పరికరాలను సమర్థంగా వినియోగంలోకి తేవాలని సూచించారు. పాఠశాలల విషయంలో ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, జీపీఆర్ఎస్ ద్వారా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. హాస్టళ్లకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ బలోపేతం చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించాలని సూచించారు. పనికిరాని వస్తువులతో స్టోర్‌రూమ్‌లుగా మారిన గదులను వెంటనే ఖాళీ చేసి విద్యార్థుల వినియోగానికి తీసుకురావాలని చెప్పారు. స్లమ్ ప్రాంతాల్లో నివసించే అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, మార్చి నెలాఖరు వరకు మంజూరైన ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అనర్హులకు ఇళ్లు కేటాయిస్తే సంబంధిత కలెక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. గ్రౌండ్ కాని ఇళ్ల విషయంలో లబ్ధిదారుల అంగీకారంతో రద్దు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు ఖరారు చేయాలని, భూ భారతిలో పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. అక్రమాలకు తావు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాజెక్టులు, రోడ్లు, కాల్వల నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. మహిళల సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన మహిళలను సంఘాల్లో చేర్చాలని, 99 రోజుల వ్యవధిలో మహిళలకు సంబంధించిన పథకాలను పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో ఒక ఎకో పార్క్ ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపకల్పన చేసి, దరఖాస్తుదారుల మొబైల్‌ఫోన్లకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించాలని, స్థానిక ప్రజాప్రతినిధులకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో 99 రోజుల కార్యాచరణకు రోజువారీ షెడ్యూల్ సిద్ధం చేశామని తెలిపారు. శానిటేషన్, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ వేగవంతం చేస్తున్నామని, వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ములుగు ఏరియా ఆసుపత్రిలో ఆధునిక పరికరాలతో వైద్యసేవలు అందిస్తున్నామని, ఇటీవల రెండు క్యాన్సర్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. టూరిస్ట్, అటవీ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ములుగు నియోజకవర్గానికి మంజూరైన 5 వేల ఇందిరమ్మ ఇండ్లలో 1,700 స్లాబ్ స్థాయికి చేరుకున్నాయని, మిగిలినవి మార్చి 31లోపు పూర్తి చేసి గృహప్రవేశానికి సిద్ధం చేస్తామని చెప్పారు. ఉపాధి హామీ నిధులతో అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపట్టామని, యువతకు టాస్క్ సెంటర్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పింగిలి కళాశాలలో ప్రజా పాలన





### ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ ప్రారంభం

**వరంగల్, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు పింగిలి కళాశాలలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా పది రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం మార్చి 6 నుండి 15 వరకు కొనసాగనుంది. కళాశాల పరిపాలన వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం, కార్యాలయ రికార్డులను సక్రమంగా నవీకరించడం, క్యాంపస్ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యంగా ఉంది. ఈ నేపథ్యంలో కళాశాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. పది రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ కమిటీల నిర్మాణం, కార్యాలయ రికార్డుల అప్డేట్, స్టాక్ వెరిఫికేషన్, గ్రీన్ క్యాంపస్ అభివృద్ధి చర్యలు, కళాశాల భవనాల మరమ్మతులు వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల క్యాంపస్‌ను పరిశీలిస్తూ ఇన్స్పెక్షన్ నిర్వహించి, వివిధ బాధ్యతల కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజుల యాక్షన్ ప్లాన్‌ను ప్రతి విభాగం బాధ్యతగా తీసుకుని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అందరూ కలిసి పనిచేస్తే కళాశాల అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు. క్యాంపస్ పరిశుభ్రత, పచ్చదనం పెంపు లక్ష్యంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పది రోజుల పాటు కొనసాగనున్న ఈ యాక్షన్ ప్లాన్ ద్వారా కళాశాల పరిపాలనలో పారదర్శకత, సమర్థత పెంపొందడంతో పాటు క్యాంపస్ అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడనుంది.

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ బాక్సింగ్ టోర్నమెంట్‌కు కాకతీయ యూనివర్సిటీ మహిళా బాక్సర్ల ఎంపిక

**వరంగల్, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

పంజాబ్ రాష్ట్రంలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో ఈ నెల 9 నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ బాక్సింగ్ టోర్నమెంట్‌కు కాకతీయ యూనివర్సిటీకు చెందిన మహిళా బాక్సర్లు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో జరిగే ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో యూనివర్సిటీ తరఫున ప్రతిభ కనబర్చేందుకు వారు సిద్ధమవుతున్నారు. ఎంపికైన క్రీడాకారిణులు ఎస్. పుష్పలత, ఏం. ఉషఅరుణ్య (గిరిజన డిగ్రీ కళాశాల, ఆసిఫాబాద్), ఎస్. జ్యోతి (వరంగల్ వెస్ట్ డిగ్రీ కళాశాల), వై. చందన (ఏవీవీ డిగ్రీ కళాశాల, వరంగల్), ఆర్. సాయి ప్రణతి, పి. అంజలి (ఏబీవీ డిగ్రీ కళాశాల), బి. అఖిల (యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, కాకతీయ యూనివర్సిటీ), ఈ. పూజిత (కాకతీయ ఇంజనీరింగ్ కళాశాల), మహమ్మద్ నబిలా (హనుమ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల) ఉన్నారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ వై. వెంకయ్య మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ పోటీల్లో మహిళా బాక్సర్లు ఉత్తమ ప్రతిభ కనబర్చి యూనివర్సిటీకి గోల్డ్ మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ సంవత్సరం ప్రత్యేకంగా ట్రాక్ సూట్లు మరియు షూస్ అందజేయనున్నట్లు తెలిపారు. మహిళా బాక్సర్లు కఠిన సాధన ద్వారా ఎక్కువ సంఖ్యలో పతకాలు సాధించి యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. యూనివర్సిటీ బాక్సింగ్ కోచ్‌గా నమిండ్ల రమేష్ వ్యవహరిస్తుండగా, జి.సి.టి. కళాశాల మరియు యూనివర్సిటీ బాక్సింగ్ జట్టుకు మేనేజర్‌గా హారిక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులు, కోచ్‌లు, శిక్షకులు మహిళా బాక్సర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## కాకతీయ యూనివర్సిటీలో ‘క్లీన్ అండ్ గ్రీన్’ కార్యక్రమాలు ప్రారంభం

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విభాగాలు, హాస్టళ్లలో విస్తృత శుభ్రత చర్యలు





**వరంగల్, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 10 రోజుల “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు ప్రారంభించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి దశలో యూనివర్సిటీలోని వివిధ కళాశాలలు, విభాగాలు, కార్యాలయాలలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. విభాగాల పరిసరాలు, కార్యాలయాలు, ల్యాబొరేటరీలు శుభ్రపరిచడంతో పాటు ఫర్నిచర్ అమరికలను సక్రమంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది చురుకుగా పాల్గొన్నారని వెల్లడించారు. తదుపరి కార్యక్రమాలలో భాగంగా యూనివర్సిటీ క్యాంపస్‌లోని కార్యాలయాలు, విభాగాలు, హాస్టళ్లలో విస్తృత శుభ్రత చర్యలు, అవగాహన కార్యక్రమాలు, ఫైల్స్ సక్రమ నిర్వహణ, ల్యాబొరేటరీల సిస్టమేటిక్ మెయింటెనెన్స్ వంటి అంశాలను కూడా “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కింద అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సిబ్బందికి సర్క్యులర్ల రూపంలో కార్యాచరణ ప్రణాళికను ఇప్పటికే అందజేసినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, హరితంగా ఉంచడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

## మహిళల్లో సైబర్ భద్రతపై చైతన్యం

### వరంగల్ పోలీసుల అవగాహన సదస్సు



**వరంగల్, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో మహిళల్లో సైబర్ నేరాలపై చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేరకు సీసీఎస్ ఏసీపీ కలకోట గిరి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై బి. శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, కానిస్టేబుల్ శివకుమార్ సంయుక్తంగా వరంగల్ నగరంలోని చెన్నై షాపింగ్ మాల్ లో సుమారు 75 మంది మహిళలకు సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై విస్తృత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో ఫేక్ అకౌంట్లు సృష్టించి మహిళలను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న విధానాలను వివరించారు. “హోం జాబ్” పేరుతో వచ్చే ఆకర్షణీయ ఆఫర్లు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పే స్కీములు పూర్తిగా మోసపూరితమైనవని స్పష్టం చేశారు. అలాగే ఫేక్ వాట్సాప్ మెసేజ్‌లు, అపరిచిత లింకులు, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించడం ద్వారా బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులు దోచుకునే విధానాలపై అవగాహన కల్పించారు. ఓటీపీలు, సీవీవీ నంబర్లు, బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. డిజిటల్ లావాదేవీల సమయంలో జాగ్రత్తలు పాటించడం, సోషల్ మీడియా గోప్యతా సెట్టింగ్స్ సక్రమంగా ఉంచడం, అనుమానాస్పద అకౌంట్లను వెంటనే రిపోర్ట్ చేయడం వంటి సూచనలు ఇచ్చారు. ఏదైనా సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, ఞఞఞ.ఛ్ఎఎవతీ-ఛతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ? వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. తక్షణ చర్యలు తీసుకుంటే మోసపోయిన డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు పోలీసుల సూచనలను శ్రద్ధగా వినిపించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సైబర్ నేరాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# ఖమ్మంలో అధునాతన ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ

**ఖమ్మం, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆధునాతన సదుపాయాలతో కూడిన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం ఖమ్మంలోని తన నివాసంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు ఆయనను కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో-కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాసరావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజకవర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు ప్రెస్ క్లబ్ నిర్మాణం, అక్రిడేషన్ కమిటీ ప్రాతినిధ్యం, అక్రిడేషన్ కార్డుల జారీ నిబంధనలపై తమ డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఖమ్మంలో ఉన్న ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల అవసరాలకు సరిపోకపోవడంతో పాటు, పార్కింగ్ వంటి కనీస సదుపాయాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రతినిధులు వివరించారు. కొత్తగా స్థలం కేటాయించి, ఆధునాతన సదుపాయాలతో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించాలని కోరారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోనూ ప్రెస్ క్లబ్ భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని, నిర్మాణాలు పూర్తయ్యే వరకు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను తాత్కాలికంగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అవకాశం ఉన్న చోట 'ఇందిరమ్మ మోడల్ హౌస్'లను ప్రెస్ క్లబ్‌ల నిర్వహణకు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మంలో అధునాతన ప్రెస్ క్లబ్ నిర్మాణంపై సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఖమ్మం జిల్లా అక్రిడేషన్ కమిటీలో 'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా' ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని యూనియన్ నాయకులు కోరారు.



2017లో ట్రేడ్ యూనియన్ చట్టం కింద నమోదైన ఈ సంఘానికి ఇప్పటివరకు కమిటీలో స్థానం దక్కలేదని వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి డబ్ల్యూజేఐ ప్రతినిధులకు కూడా అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇటీవల జారీ చేసిన 'తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్--2025'లోని కొన్ని నిబంధనలు జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇబ్బందిగా మారాయని ప్రతినిధులు తెలిపారు. 2,000 నుంచి 15,000 సర్క్యులేషన్ ఉన్న చిన్న పత్రికలకు జిల్లా కేంద్రంలో అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం లేదని, 15,000 నుంచి 25,000 సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకే కార్డు ఇవ్వడం జరుగుతోందని పేర్కొన్నారు. 25,000 నుంచి 75,000 సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు కూడా పరిమిత సంఖ్యలోనే కార్డులు ఇస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో పని చేసే క్రైమ్, స్పోర్ట్స్, కల్చరల్, ఎడ్యుకేషన్ జర్నలిస్టులకు, అలాగే డెస్క్, వెబ్‌సైట్, ఫ్రీలాన్స్, కేబుల్ టీవీ జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలన్నింటిపై మంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల వృత్తి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రెస్ క్లబ్ నిర్మాణం, అక్రిడేషన్ సమస్యల పరిష్కారానికి ముందడుగు పడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక అమలుకు మున్సిపాలిటీ సిద్ధం

**99 రోజుల కార్యాచరణ.. శుభ్రత, ఫాగ్గింగ్, తాగునీరు, వీధి దీపాల సమస్యలపై కౌన్సిలర్లు--అధికారులతో సమీక్ష.**




**మార్చి 06 జైభీమ్ ప్రతినిది (వరంగల్ /వర్ధన్నపేట)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పాలకుర్తి సారంగపాణి పాల్గొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో ఉన్న సైడ్ కాలువలను శుభ్రపరచడం, మూళ్ళ పొదలను తొలగించడం, రోడ్లను శుభ్రం చేయడం, దోమల నివారణ కోసం ఫాగ్గింగ్ నిర్వహించడం, తాగునీటి సరఫరా మెరుగుపరచడం, వీధి దీపాల సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమస్యలను 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా త్వరితగతిన పరిష్కరించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సమావేశం అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నేతవత్ శిభారాణి, వార్డు కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, బానోతు జ్యోతి, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, తిరుపతి వాణి, సెక్షన్ అధికారులు, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు ఎస్ఆర్ కాలేజ్ విద్యార్థుల మృతి**



**హసన్‌పర్తి, 06 మార్చి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని పెద్ద చెరువు సమీపంలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సార్ కాలేజ్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా, ఎదురుగా వచ్చిన టిప్పర్ లారీ ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో మృతులను సుప్రతిక, అక్రమ్‌గా గుర్తించారు. ప్రమాద తీవ్రత కారణంగా ఇద్దరూ సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనతో కాలేజ్ వర్గాలు, కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. టిప్పర్ లారీ అధిక వేగంతో రావడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణలో నేటి నుండి జూన్ 12 వరకు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' పేరిట 99 రోజుల కార్యాచరణ

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

గ్రామ, వార్డు సభలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం, పది వారాల పాటు వారానికో ప్రత్యేక విభాగం, శాఖ కార్యక్రమాలపై వారోత్సవాలు.. అన్ని జిల్లాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహించి లక్ష మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యం. 99 రోజుల కార్యక్రమంలో సర్పంచి నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ప్రజాప్రతినిధులందరినీ భాగస్వాములను చేయనున్న ప్రభుత్వం.

# మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో స్టేజ్ నిర్మాణం కోసం సర్పంచ్ కు వినతిపత్రం

**ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పాండు**

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**



వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో స్టేజ్ నిర్మాణం కోసం సర్పంచ్ కి వినతి పత్రం అందజేసిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే పాండు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ సర్పంచ్ కె ఆనంద్ కుమార్, వార్డ్ మెంబర్స్, అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎం కాంతమ్మ, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు చేరువగా వైద్య సేవలు

**ఐనవోలు పీహెచ్‌సీలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు.**
**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.**
**ఆరోగ్యంపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచన.**

**మార్చి 6 జై భీమ్ ప్రతినిధి (హన్మకొండ / ఐనవోలు)**

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన వైద్య సేవల గది, ఎక్స్‌రే గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని తెలిపారు. వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్న ఆయన, ఈ శిబిరాల్లో స్పెషలిస్ట్ వైద్యులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేస్తారని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని పేద ప్రజలకు వైద్య చికిత్సల కోసం అధిక మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.గ్రామాల్లో నివసించే ప్రజలకు వైద్య సదుపాయాలు సులభంగా అందేలా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే సమస్యలను ముందుగానే నివారించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా డీఎంహెచ్ఓ అప్పయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వేములవాడలో అంగరంగ వైభవంగా రాజన్న కళ్యాణం.. పరవశించిన భక్తజనం!

**శివనామస్మరణతో మారుమోగిన క్షేత్రం.. భక్తుల సమక్షంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వరుల వివాహ మహోత్సవం!**
**రాజన్న క్షేత్ర అభివృద్ధికి 150 కోట్లు.. కళ్యాణ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్!**
**చరిత్రలో తొలిసారి గుడి చెరువు పార్కింగ్ ఏరియాలో శివ కళ్యాణం.. పోటెత్తిన 70 వేల మంది భక్తులు!**

**వేములవాడ జై భీమ్ న్యూస్**

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినోత్సవాలను పురస్కరించుకుని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలోని శివ కళార్చన వేదిక వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ మండపంలో లోక కళ్యాణార్థం స్వామివారి వివాహ వేడుకను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సన్నిధిలో శివ కళ్యాణం భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా గుడి చెరువు ఆవరణలోని పార్కింగ్ ఏరియాలో ఉన్న శివకళ్యాణం స్టేజ్ మీద ఈ వేడుకను నిర్వహించడం విశేషమని ఆయన పేర్కొన్నారు. సుమారు 70 వేల మందికి పైగా భక్తులు ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు తరలివచ్చారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ అధికారుల సమన్వయంతో అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి



నేతృత్వంలో రాజన్న ఆలయాన్ని 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, అతి త్వరలోనే ఆలయ రూపురేఖలు మారిపోతాయని ధీమా వ్యక్తం చేశారు. ఆ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో లోక కళ్యాణం జరిగి ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.





# సర్వే నంబర్లలోనే చిక్కుకున్న శ్రీ రాజరాజేశ్వర ఆలయ భూమి... కబ్జాదారుల కన్ను?

**1439లో 18 గుంటలు**
**1440లో 6 గుంటలు... మొత్తం 24 గుంటల - దేవాలయ భూమిపై వివాదం**
**ఇల్లందలో కలకలం**
**సర్వే చేయాలని గ్రామ ప్రజల డిమాండ్**


**మార్చి 6 జైభీమ్ ప్రతినిధి, (వరంగల్ / వర్ధన్నపేట)**

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులో ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన భూములు కబ్జాదారుల కొరల్లో కనుమరుగవుతున్నాయన్న ఆరోపణలు గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ దేవాలయం భక్తుల విశ్వాసానికి కేంద్రంగా నిలిచినా, ప్రస్తుతం ఆలయ భూములపై ఆక్రమణలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామస్థుల వివరాల ప్రకారం, దేవాలయానికి గతంలో నమోదైన భూమి మొత్తం 24 గుంటలుగా రికార్డుల్లో ఉన్నట్లు చెబుతున్నారు. ఇందులో సర్వే నెంబర్ 1439లో 18 గుంటలు, సర్వే నెంబర్ 1440లో 6 గుంటలుగా నమోదు ఉన్నట్లు సమాచారం. అయితే కాలక్రమేణా ఈ భూమి పరిమాణం తగ్గుతూ వస్తోందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం ఆలయ శివారు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు నిర్మాణాలు చేపట్టడం, సరిహద్దులను మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ చర్యల వల్ల దేవాలయానికి చెందిన భూమి క్రమంగా ఆక్రమణకు గురవుతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రికార్డులు వెలుగులోకి తేవాలన్న డిమాండ్**

గ్రామ పెద్దలు, భక్తులు చెబుతున్న వివరాల ప్రకారం పాత పహాణీలు, దేవాదాయ శాఖ రికార్డులు, భూసర్వే పత్రాలు పరిశీలిస్తే అసలు భూమి పరిమితి బయటపడుతుందని అంటున్నారు. అధికారికంగా సర్వే నిర్వహిస్తే నిజానిజాలు స్పష్టమవుతాయని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఆలయ కమిటీపై ప్రశ్నలు**



ఈ వ్యవహారంలో ఆలయ కమిటీ పాత్రపై కూడా గ్రామంలో చర్చ జరుగుతోంది. ఆలయ భూములను కాపాడాల్సిన కమిటీ సభ్యులు స్పందించకపోవడం, కొందరు వ్యక్తులకు పరోక్షంగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై కమిటీ స్పష్టత ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలా?-**

కొంతమంది కబ్జాదారులు తప్పుడు సమాచారం, పత్రాలతో అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అసలు సర్వే రికార్డుల ఆధారంగా భూమి హద్దులను గుర్తించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**చట్టం ఏమి చెబుతోంది?**


దేవాలయాలకు చెందిన భూములను రక్షించేందుకు తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టంలో స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. దేవాలయ భూములను ఎవరూ వ్యక్తిగతంగా ఆక్రమించుకోలేరు. ఆక్రమణ జరిగితే దేవాదాయ శాఖ లేదా రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని భూమిని ఖాళీ చేయించే అధికారం కలిగి ఉంటారు. అవసరమైతే అధికారిక సర్వే నిర్వహించి సరిహద్దులు గుర్తించాల్సి ఉంటుంది.

**తక్షణ సర్వే చేయాలన్న ప్రజలు**

ఈ నేపథ్యంలో ఇల్లంద గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ భూములపై తక్షణ సర్వే నిర్వహించి అసలు భూమి విస్తీర్ణం ఎంత, ప్రస్తుతం మిగిలింది ఎంత అన్న విషయాన్ని వెల్లడించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**"ఆలయ భూమిని కాపాడండి**

కబ్జాలను అరికట్టండి" అని గ్రామస్థులు, భక్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




## ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హన్మకొండ, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూము గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ గోదాంలలో జిల్లాకు సంబంధించి ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎంలు), వివిప్యాట్లను భద్రపరిచారని కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలు నిఘా, పోలీసు భద్రత ను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా పర్యవేక్షణకు సంబంధించిన రికార్డును కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ గోదాం ల వద్ద భద్రతను, సీసీ కెమెరాలు నిఘాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, కుసుమ శ్యాంసుందర్, నాగవెల్లి రజిని కాంత్, సయ్యద్ ఫైజుల్లా, ఎండి. నేహాల్, తదితరులతోపాటు ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం కార్యాలయానికి బాంబు బెదిరింపు

**14 బాంబులు పెట్టామని, మధ్యాహ్నం పేలుతాయని బెదిరింపు మెయిల్**
**పోలీసులకు సమాచారం అందించిన సిబ్బంది**
**తనిఖీ చేసి ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించిన బాంబు స్క్వాడ్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ బేగంపేటలోని వాతావరణ కేంద్రం కార్యాలయానికి బెదిరింపు మెయిల్ వచ్చింది. కార్యాలయంలో 14 బాంబులు పెట్టామని, అవి మధ్యాహ్నం పేలుతాయంటూ ఆ మెయిల్‌లో హెచ్చరించారు. తనిఖీలు చేపట్టిన బాంబు స్క్వాడ్ ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించింది. హైదరాబాద్‌లో బాంబు బెదిరింపులు రావడం ఇటీవలి కాలంలో ఎక్కువైంది. శంషాబాద్ విమానాశ్రయం, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈరోజు ఉదయం వాతావరణ శాఖకు బెదిరింపు మెయిల్ రావడం కలకలం రేపింది. అప్రమత్తమైన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిబ్బందిని బయటకు పంపించి బాంబు స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. ఈ బెదిరింపు మెయిల్ ఫేక్ అని తేల్చింది.

## తిరుమలాయపల్లిలో ముదిరాజ్ మహాసభల మానవతా కార్యక్రమం

**బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం**





**తిరుమలాయపల్లి, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తిరుమలాయపల్లిలో ఇటీవల జరిగిన రెండు విషాద సంఘటనల నేపథ్యంలో ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యవర్గం మానవత్వాన్ని చాటింది. అనారోగ్యంతో మృతి చెందిన చిక్కుడు సంధ్యారాణి కుటుంబానికి, అలాగే ప్రమాదవశాత్తు మరణించిన అన్నెపు అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి వారికి ధైర్యం చెప్పింది. చిక్కుడు సంధ్యారాణి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యవర్గం సభ్యులు గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. సిద్దిపేట జిల్లా మాజీ కౌన్సిలర్ పెసర రాజు గారి సహకారంతో సంధ్యారాణి కుటుంబానికి దీర్ఘకాలిక ఆర్థిక భద్రత కల్పించే ఉద్దేశంతో రూ.30,000 విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను పోస్టాఫీసులో ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబానికి భవిష్యత్తులో కొంతైనా ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో ఈ సహాయం అందించామని నాయకులు తెలిపారు. అలాగే ప్రమాదవశాత్తు మరణించిన అన్నెపు అంజయ్య కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి, వారికి రూ.3,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పెసర రాజు గారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, అవసరమైన ప్రతి సహాయం అందించడానికి ముదిరాజ్ మహాసభలు సిద్ధంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభల మండల కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, కుల బాంధవులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. బాధలో ఉన్న కుటుంబాలకు సంఘీభావంగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. సామాజిక ఐక్యతతోనే ఇలాంటి కష్టసమయాలను అధిగమించవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి మార్నేని ఘన సన్మానం

**పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు.**
**మాజీ టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు.**

**మార్చి 6 జైభీమ్ ప్రతినిధి (వరంగల్/ వర్ధన్నపేట)**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డిని మాజీ టీజీ క్యాబ్ మరియు డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రాజ్యసభ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి ఎంపిక కావడం తెలంగాణకు గర్వకారణమని మార్నేని రవీందర్ రావు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అవగాహనతో పాటు పార్టీ పట్ల అంకితభావం ఉన్న నాయకుడిగా ఆయన సేవలు రాష్ట్రానికి మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాజ్యసభకు అభ్యర్థిగా ఎంపిక చేసిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం రాజ్యసభ వేదికగా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారూ.... నా రెండు చేతులెత్తి నీ కాళ్ళకు పాదాభివందనం చేస్తున్న రైతులను కాపాడండి

**రాపోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండు వెంకటేష్**
**మనకు ఓట్లు వేసి గెలిపించిన నిరుపేదలు కుటుంబాలు సార్ ఆ రైతులు ఇండస్ట్రీస్ పార్క్ వేరే మండలానికి మార్చండి సారు....**

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**



వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డినీ కోరుకుంటూ మాట్లాడుతూ.. గండు వెంకటేష్ రాపోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న, గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మీ గెలుపు కొరకు మా రాపోలు గ్రామంలో నా గ్రామ కమిటీ తరఫున మీరు గెలవాలని పెద్ద ఎత్తున కష్టపడడం, రాఘవపూర్ నుండి తొండపల్లి వరకు మీ ఎమ్మెల్యే ఎలక్షన్లో ఏ గ్రామంలో ఇవ్వని అత్యధిక మెజార్టీ నా రాహుల్ గ్రామంలో 175 మెజార్టీ ఇచ్చిన, కానీ మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా రాపోలు గ్రామంలో ఉన్నటువంటి గవర్నమెంట్ భూమి, సర్వే నెంబర్ 227 మరియు 269 మరియు 237 మరియు పట్ట భూమి 101 మొత్తం భూమి 610 ఎకరాల 10 గుంటలు భూమి మన ప్రభుత్వం ఇండస్ట్రీస్ పార్క్ కొరకు, భూమిలేని పేద రైతు దగ్గర లాక్కుంటున్నారు. ఇది చాలా తప్పు ఎందుకంటే మనకు ఓట్లు వేసి గెలిపించిన వారికి మనం మోసం చేస్తున్నాం, ప్లీజ్ సార్ మా యొక్క గ్రామాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే ఈ యొక్క ఇండస్ట్రీస్ పార్కును వేరే మండలాలకు మార్పు చేస్తారని, నేను మీకు రెండు కాళ్లకు పాదాభివందనం చేస్తున్న అని బాధపడ్డారు. ఈ విషయంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి రైతులకు అండగా ఉంటానని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు కూడా మహేష్ రెడ్డి నీ కలిసి వారి బాధ వ్యక్తం చేసుకున్నారు.

## ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హన్మకొండ, 06 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూము గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ గోదాంలలో జిల్లాకు సంబంధించి ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎంలు), వివిప్యాట్లను భద్రపరిచారని కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలు నిఘా, పోలీసు భద్రత ను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా పర్యవేక్షణకు సంబంధించిన రికార్డును కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ గోదాం ల వద్ద భద్రతను, సీసీ కెమెరాలు నిఘాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, కుసుమ శ్యాంసుందర్, నాగవెల్లి రజిని కాంత్, సయ్యద్ ఫైజుల్లా, ఎండి. నేహాల్, తదితరులతోపాటు ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem



# అల్లు అర్జున్‌కు థ్యాంక్స్ చెప్పిన అర్ధాంగి స్నేహారెడ్డి

**అల్లు అర్జున్, స్నేహారెడ్డి పెళ్లికి నేటితో 15 ఏళ్లు పూర్తి**
**సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్టులు పెట్టిన స్టార్ కపుల్**
**అయాన్, అర్హ, రెండు కుక్కలే మా ప్రపంచమన్న స్నేహ**
**బన్నీ వెడ్డింగ్ యానివర్సరీ రోజే తమ్ముడు శిరీష్ వివాహం**

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇంట ప్రస్తుతం పండుగ వాతావరణం నెలకొంది. నేడు (మార్చి 6) అల్లు అర్జున్, స్నేహారెడ్డి తమ 15వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు ప్రేమను కురిపించుకుంటూ ఎమోషనల్ పోస్టులు పెట్టారు. ఈ జంట పెళ్లి చేసుకుని నేటికి సరిగ్గా 15 ఏళ్లు పూర్తయింది. ఈ స్పెషల్ డే సందర్భంగా స్నేహారెడ్డి తన భర్తతో ఉన్న ఫొటోలతో పాటు పిల్లలు అయాన్, అర్హలతో ఉన్న ఫొటోలను షేర్ చేశారు. "15 ఏళ్ల తర్వాత.. మనం ప్రేమతో నిండిన జీవితాన్ని నిర్మించుకున్నాం. మన ఇద్దరు పిల్లలు, మన రెండు పెంపుడు కుక్కలే నాకు సర్వస్వం. ఎన్నో జ్ఞాపకాలు మన సొంతం. నా జీవితంలోని ప్రతి దశలోనూ నాకు తోడుగా ఉన్నందుకు ధన్యవాదాలు" అంటూ స్నేహ రాసుకొచ్చారు. మరోవైపు అల్లు అర్జున్ కూడా భార్యకు శుభాకాంక్షలు చెబుతూ.. "హ్యాపీ యానివర్సరీ క్యూటీ.. 15 ఏళ్ల బంధం ఇది. నువ్వు లేకపోతే ఈ ప్రయాణం ఇంత అందంగా ఉండేది కాదు" అంటూ పోస్ట్ చేశారు. అలాగే నవ్వులు, స్నేహంతో నిండిన జీవితం అంటూ స్నేహతో ఉన్న మరో బ్లాక్ అండ్ వైట్ ఫొటోను కూడా పంచుకున్నారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయమైన వీరిద్దరూ స్నేహితులుగా మారి, అనంతరం ప్రేమించి, పెద్దలను ఒప్పించి 2011 మార్చిలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. మరో ఆసక్తికరమైన విశేషమేమిటంటే.. సరిగ్గా అన్నయ్య పెళ్లి రోజే తమ్ముడు అల్లు శిరీష్ ఓ ఇంటివాడు అవుతున్నాడు. నయనికా రెడ్డితో శిరీష్ వివాహం నేడే (మార్చి 6) జరుగుతుండటంతో అల్లు వారి ఇంట సంబరాలు అంబరాన్నంటాయి. ఒకపక్క తమ వెడ్డింగ్ యానివర్సరీ, మరోపక్క తమ్ముడి పెళ్లి కావడంతో అల్లు అర్జున్ ఆనందానికి అవధులు లేవు. ప్రస్తుతం అల్లు అర్జున్, స్నేహ ఇద్దరూ శిరీష్ పెళ్లి వేడుకల్లో సందడి చేస్తూ ఆ ఫొటోలను ఫ్యాన్స్‌తో పంచుకుంటున్నారు.

# పుకార్లకు మరింత బలం... ఒకే కారులో వచ్చిన విజయ్, త్రిష



తమిళ సినీ పరిశ్రమలో దశాబ్దాలుగా వెలుగొందుతున్న నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్, ప్రముఖ నటి త్రిషల మధ్య ఉన్న ఏదో ఉందంటూ వస్తున్న పుకార్లు ఇప్పుడు మరోసారి కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. తన భర్తకు ఒక నటితో సంబంధం ఉందంటూ విజయ్ భార్య సంగీత ఇటీవల సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి తరుణంలో, చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్–త్రిష జంట ఒకే కారులో కలిసి రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ప్రముఖ నిర్మాత కల్పతి ఎస్. సురేశ్ కుమారుడి వివాహ వేడుకకు తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన దిగ్గజాలంతా హాజరయ్యారు. అయితే, అందరి కళ్లు మాత్రం విజయ్, త్రిషలపైనే నిలిచాయి. వారిద్దరూ కలిసి ఒకే కారులో రావడం, వేడుకలో పక్కపక్కనే కూర్చుని సందడి చేయడం చూసిన వారంతా వారి మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమేనా? లేక అంతకు మించి ఏమైనా ఉందా? అనే చర్చలు మొదలుపెట్టారు. గతంలో వీరిద్దరూ 'ఘిల్లి', 'తిరుపాచి', 'కురువి', 'లియో' వంటి చిత్రాల్లో కలిసి నటించారు. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య ఏదో ఉందనే ఊహాగానాలు ఉన్నప్పటికీ, ఎప్పుడూ ఇలా బహిరంగంగా ఒకే కారులో కనిపించిన దాఖలాలు లేవు. విజయ్ వ్యక్తిగత జీవితం చుట్టూ వివాదాలు నడుస్తున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. గత డిసెంబర్‌లోనే విజయ్ భార్య సంగీత విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడిస్తూ, తన భర్తకు ఒక నటితో అనుబంధం ఉందని చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద తుపానును సృష్టించాయి. ప్రస్తుతం ఈ విడాకుల కేసు చెంగల్పట్టు కుటుంబ న్యాయస్థానంలో కొనసాగుతోంది. అటు రాజకీయంగా చూస్తే, రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం విజయ్ తన శక్తియుక్తులను ధారపోస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి వ్యక్తిగత విమర్శలు ఆయన రాజకీయ ప్రస్థానంపై ఎలాంటి ప్రభావం చూపుతాయోనని అభిమానులు, రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# ఆరంభం అదిరింది కార్యక్రమం మెరిసింది










**విద్యార్థులు ప్రయోజకులు కావాలి**
**విద్యా ప్రమాణాలను పూర్తిస్థాయిలో పెంపొందించుకోవాలి**
**అనుకున్న లక్ష్యాలను సాధించడం కోసం ఎంతో కష్టపడాలి**
**కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెరిసిన విద్యార్థుల ప్రతిభ**
**రూబీ జస్ట్ 2026ప్రారంభ సన్నాహక సమావేశం**
**రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:–**

కాకతీయ విశ్వవిద్యాలయంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూబీ జస్ట్ 2026 కార్యక్రమం కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ "మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ గా ప్రొఫెసర్.కే బిక్షాలు వచ్చిన నుండి చాలా మార్పులు జరుగుతున్నాయి. ఉదయాన్నే విద్యార్థినిలు వారి వారి క్లాసులకు 9:30 ముందే చేరుకుంటున్నారు. ఈ కాలేజీలో నేను ప్రత్యక్షంగా సైకాలజీ డిపార్ట్మెంట్లో ఉండటం వల్ల ఇక్కడేం జరుగుతుందో నాకు అంత తెలిసిపోతుంది. ఇక్కడ ఫ్యాకల్టీ అందరూ అంకితభావంతో పని చేస్తారు. విద్యార్థినీల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కొందరు అధ్యాపకులు వీలు కల్పించుకొని సండే రోజు కూడా తరగతులు నిర్వహిస్తుంటారు. ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీరు భవిష్యత్తులో మంచి అభ్యున్నతి సాధిస్తారని కోరుకుంటున్నాను. ఇక్కడ అంకితభావం కలిగిన అధ్యాపకులు పనిచేస్తున్నారు అనటానికి వేరే ఏ ప్రమాణం వెతకడానికి లేదు, ముఖ్యంగా ఇక్కడ జరుగుతున్న ప్రాంగణ నియమకాలే అందుకు నిదర్శంగా నిలుస్తాయని చెప్పవచ్చు. యూనివర్సిటీ మొత్తంలో అత్యున్నత ప్రాంగణ నియామకాలు ఎక్కడ జరుగుతాయి అని అంటే కాకతీయ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోనే అని చెప్పవచ్చు. విద్యార్థినీలుగా మీరు ఎంత స్కిల్స్ ను అభివృద్ధి పరుచుకుంటే అంత గొప్పగా అభివృద్ధిని సాధించుతారు. కాలేజీలో విద్యార్థినీల కోసం మేము కల్పిస్తున్న సదుపాయాలన్నీ మీరు వినియోగించుకొని జీవితంలో రానిస్తారని కోరుకుంటున్నాను" అని అన్నారు

**ప్రొఫెసర్ కిరణ్ కుమార్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్)**

ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ప్రొఫెసర్ కిరణ్ కుమార్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్) సార్ రూబీ జస్ట్ 2026 ను ఉద్దేశించి ప్రత్యేకంగా మాట్లాడుతూ "ఒక ప్రత్యేకమైన క్వాలిటీ కలిగినది రూబీ అయితే ఆ రూబీ మీరు విద్యార్థినీలుగా... మీ జీవితంలో ఆనందానుభూతులు కలిగి ఉండాలని కోరుకునేదే రూపీ జస్ట్" అని నేను అనుకుంటున్నాను. 50 సంవత్సరాల క్రితమే కంప్యూటర్ సైన్స్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన సుధా నారాయణమూర్తి గూర్చి మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితమే కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో డిగ్రీ పూర్తి చేసిన కూడా మన దేశ సంప్రదాయాల ప్రకారం వివాహమైన ఒక స్త్రీగా కుటుంబ బాధ్యతల నిర్వహణ పనుల్లో బంధించబడి కుటుంబ సంక్షేమం కోసం తృణప్రాయంగా ఉద్యోగాన్ని వదిలివేశారు. ఆనాటి పరిస్థితుల్లో ఆమె ఉద్యోగాన్ని వదిలివేయవలసి వచ్చింది. అయినా ఆమె ఆత్మవిశ్వాసం ఎన్నడు తగ్గించుకోలేదు. ఆమె ఆలోచన విధానాన్ని మార్చుకుంది. అందరితో ఆగకుండా ఒక రచయిత్రిగా సమాజ ఉద్ధరణకు కంకణం కట్టుకుంది. "నమ్మకాన్ని మన హృదయంలో నింపుకొని విజయం సాధించాలన్న తపనతో శ్రమ పడుతూ ఆశాభావంతో ముందుకు వెళ్లడం అనేది ఒక గొప్ప విషయం విద్యార్థిని విద్యార్థులు అలాంటి ఆశాభావాన్ని కలిగి ఉండాలి" "ఈ ఆధునిక సమాజంలో ఉద్యోగ అవకాశాలు అమ్మాయిలకు అనంతంగా ఉన్నాయి" కానీ మీరు అందులో ఉన్న గ్రూపులలో కలిసిపోయే తత్వాన్ని కలిగి ఉన్నారా? లేదా ?అనే మీమాంస మీలో ఉందా? లేదా? అనేది కనుక్కోవడానికి ఈ ప్రాంగణ నియామకాల టెస్టులు జరుపుతారు. మీ రెస్యూమ్ లో మీరు ఎన్ని టెక్నికల్ కల్చరల్ ఈవెంట్లలో పాల్గొంటున్నారు మీ విద్యాలయం కాకుండా ఇంకా బయట విద్యాలయాల్లో మీ ప్రతిభను చాటుతున్న సందర్భాలు ఎన్ని ఉన్నాయో చూస్తారు. అవి ఎక్కువగా ఉంటే మీరు ఇతరులతో కలిసి పోయే తత్వాన్ని కలిగి ఉన్నారని హెచ్ఆర్ రౌండ్ లో నిర్ణయించబడతారు. మీరు టీం లతో కలిసి పని చేయగలుగుతారా లేదా అనేది ఈ రకమైన ఈవెంట్లలో పాల్గొనే ఉచ్చుకత ఆధారంగానే తెలుసుకుంటారు. కాబట్టి విద్యార్థినిలు అన్ని రంగాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ విజయ పతంలో నడుస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను.

**ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె బిక్షాలు**

మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె బిక్షాలు మాట్లాడుతూ మా కళాశాలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థిని ఆర్థిక స్వాతంత్రం పొందుకోవాలని దిశలో అధ్యాపకులుగా మేము కృషి చేస్తున్నాం. వల్ల తదనంతర జీవితంలో ఏది మంచి ఏది చెడు తెలుసుకుంటూ ఒక పద్ధతి ప్రకారం జీవించడానికి కూడా ఇక్కడ లైఫ్ స్కిల్స్ కూడా నేర్పించబడుతాయి. మా కాలేజీలో పని చేస్తున్నది అతి తక్కువ మంది అధ్యాపకులు నాన్టిక్ సిబ్బంది అయినా కానీ యూనివర్సిటీ స్థాయిలో అత్యున్నత ఫలితాలు తీసుకొస్తున్నాము. అది మా యొక్క ఫ్యాకల్టీ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు అంకిత భావంతో పనిచేస్తున్న తీరుకు నిదర్శనం" అంటూ చెప్పారు.

**అకాడమీ కోఆర్డినేటర్ అధ్యాపకురాలు టి అర్చన**

మహిళా ఇంజనీరింగ్ కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ అధ్యాపకురాలు టి అర్చన మాట్లాడుతూ "కాలేజీలో కల్పిస్తున్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థినిలు వారి జీవితాన్ని మంచిగా తీర్చిదిద్దుకుంటూ జీవితంలో రానిస్తారని కోరుతూ, కాలేజీలో జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. రూబీ జస్ట్ 2026 కన్వీనర్ గా వ్యవహరించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం సురేందర్ మాట్లాడుతూ" రూబీ జస్ట్ ప్రారంభోత్సవ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేసినందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ ఈరోజు జరగవలసిన టెక్నికల్ ఈవెంట్ల గూర్చి రేపు జరగాల్సిన కల్చరల్ ఈవెంట్ల గురించిన సమాచారాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమం సజావుగా జరగడానికి మొదటి నుండి తోడ్పాటు అందించిన స్టూడెంట్ కోఆర్డినేటర్స్, రూబీజెస్ట్ కన్వీనర్ యం సురేందర్ ల కృషి గుర్తించ తగింది. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ సిబ్బంది కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆర్. వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ వీరు నాయక్, యాదగిరి, సుమన్, సంజయ్, తాజోద్దీన్, సాయి ప్రసాద్, చాగంటి శ్రీనివాస్, సిహెచ్ మధు లావణ్య చైతన్య రాజేశ్వర్, తిరుమల్ సింగ్, రాజమణి, ప్రమీల, మమత, కవిత, కల, కోమల కళాశాల అధ్యాపకులు అకాడమిక్ కోఆర్డినేటర్ డా. అర్చన, ప్లేస్మెంట్ ఆఫీసర్ బొల్లం కిరణ్, వాణిశ్రీ, దీప్తి, స్వప్న, శ్రీజ, రచన, సాహితీ సిద్దోజు, యశస్విని, అనూష, మమత, వాణి, డా. జ్యోత్స్న, వెంకటేష్ తూర్పటి, జి.కిషన్‌లు పాల్గొన్నారు.

# మహాశాంతి హోమాలకు ఎమ్మెల్యే ఆరూరి రమేష్, తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లులకు ఘన ఆహ్వానం





**హన్మకొండ, 06 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్):**

వరంగల్ ప్రాంతంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరించడంతో పాటు సమాజంలో శాంతి--సౌహార్దతలను నెలకొల్పే లక్ష్యంతో మహాశాంతి హోమ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ మహోత్సవానికి ప్రముఖ ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులకు నిర్వాహకులు ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లులకు ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. స్థానిక దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల సాన్నిధ్యంలో మహాశాంతి హోమాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. రాష్ట్ర శాంతి, ప్రజల ఆయురారోగ్యాలు, పంటలాభాలు, సుభిక్షం, సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం రోజున ఉదయం గణపతి పూజతో ప్రారంభమై గణపతి హోమం, నవగ్రహ శాంతి హోమం, రుద్రాభిషేకం తదితర విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మహాశాంతి హోమాన్ని వేద మంత్రోచ్చారణల నడుమ ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఆరూరి రమేష్ మాట్లాడుతూ, ప్రజల శ్రేయస్సు కోసం నిర్వహించే ధార్మిక కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. సమాజంలో శాంతి నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక విలువలను ఆచరించాలని సూచించారు. నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మహాశాంతి హోమం ద్వారా సమాజానికి మేలు కలగాలని ఆకాంక్షిస్తూ, కార్యక్రమానికి హాజరై తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. మార్చి 8, 2026 ఆదివారం ఉదయం 9 గంటలకు హనుమకొండలోని కాళోజి కాలక్షేత్రం సమీపంలోని హయాగ్రీవాచారి గ్రౌండ్‌లో ఈ మహాశాంతి హోమ కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు, వారాహి అమ్మవారి అనుగ్రహంతో 500 హోమగుండాలతో ఈ మహాయజ్ఞాన్ని ఘనంగా చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అగ్నికుండాల్లో ఆహుతులు సమర్పిస్తూ దేశ శాంతి, ప్రజల సౌఖ్యం, కుటుంబాల అభ్యుదయం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. వారాహి అమ్మవారికి విశేష పూజలు, అలంకరణలు నిర్వహించడంతో పాటు "మా భూలోక వారాహి" అనే భక్తి గీతాన్ని కూడా ఈ సందర్భంగా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఉమా విద్యాసాగర్, రత్నమాల శ్రీనివాస్, అరుణ పూర్ణచందర్, సుకన్య అనిల్, సునంద రాంచందర్ రావులు మాట్లాడుతూ, మహాశాంతి హోమం వంటి మహాయజ్ఞాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని యజ్ఞంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. దేశ శాంతి, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సుభిక్షం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. మహాశాంతి హోమాల ద్వారా ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, సమాజంలో సుభిక్షం, ఐక్యతా భావం మరింత బలపడాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.